# సినిమా


శ్రియ

# అదిరిందమ్మా... సైమా


రానా, నాని, రణ్‌బీర్‌కపూర్, మాధవన్

దక్షిణాది తారల ఆగమనంతో అబుదాబికి కొత్త మెరుపులొచ్చాయి. అక్కడ సైమా (సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్) వేడుకలు వరుసగా రెండో రోజూ అట్టహాసంగా సాగాయి. తారల ఆట పాటలు, కేరింతల మధ్య శనివారం 'సైమా' సంబరాలు ముగిశాయి. బాలీవుడ్ తారలు రణ్‌బీర్ కపూర్, కత్రినాకైఫ్ రాక 'సైమా' ఆనందాన్ని మరింత పెంచింది. వేదికపై రానా, నాని, రణ్‌బీర్, మాధవన్ పంచె కట్టుకొని దక్షిణాది సంప్రదాయాన్ని ఆహుతులకు పరిచయం చేశారు. నయనతార, శ్రియ, త్రిష.. ఇలా దక్షిణాది సీనియర్ కథానాయికలంతా ఓచోట ప్రత్యక్షం అవ్వడం ఆకట్టుకొంది. తమిళ, మలయాళ చిత్రసీమకు చెందిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు వివిధ కేటగిరిల్లో అవార్డులు ప్రదానం చేశారు. ఉషా ఉతప్, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, ఖుష్బు, ప్రకాష్‌రాజ్, నిక్కీ గల్రానీ, మంజిమా మోహన్, సుబ్రఅయ్యప్ప, మీనా, మంచు లక్ష్మీప్రసన్న, సీరత్‌కపూర్ తదితరులు పాల్గొన్నారు.


ఉషా ఉతప్, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, ఖుష్బు, ప్రకాష్‌రాజ్


నిక్కీ గల్రానీ


మంజిమా మోహన్


సుబ్ర అయ్యప్ప


మీనా


కత్రినాకైఫ్


సీరత్ కపూర్


నయనతార, మంచు లక్ష్మీ ప్రసన్న, త్రిష